# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజా ఇలాంగో

## క్రిమినల్ అప్పీలునెంబరు.808/2016

**తీర్పు:**

నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్లు యాక్ట్, సెక్షన్ 138 క్రింద శిక్షింపతగు నేరమునకు, నిందితుని నేరస్థునిగా శిక్ష విధించుచూ, మరియు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష , మరియు రూ.10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) జరిమాన చెల్లించవలెననియు, చెల్లించనిచో మూడు నెలల కాలం సాధారణ జైలు శిక్ష అనుభవించవలెనని,XIX అదనపు ప్రధాన మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, హైదరాబాద్, 03-05-2011న సి.సి.నెంబరు. 100/2010లోని తీర్పును రద్దు చేయుచూ, అప్పీలును అనుకూలంగా పరిష్కరించిన,IIవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాద్, క్రిమినల్ అప్పీలు నెంబరు.251/2011లోని 11-09-2012 నాటి తీర్పును సవాలు చేయుచూ, ఫిర్యాది ప్రస్తుత క్రిమినల్ అప్పీలును దాఖలు చేసెను.

ఫిర్యాది యొక్క కేసు సంక్షిప్తంగా ఈ కింది విధంగా ఉంది.

ఫిర్యాది యొక్క భర్త మరియు నిందితుడు స్నేహితులు, అటువంటి పరిచయం కారణంగా, తన చీరల వ్యాపారంలో పెట్టుబడి పెట్టుకొనుటకు కొంత డబ్బు అడిగెను, మూడు నెలలలోగా చెల్లించునట్లు అంగీకరించి, నిందితుని కోరికను మన్నించి, ఫిర్యాది నిందితుని నమ్మి తేదీ.20-03-2007న, రూ.1,50,000/- చే బదులుగా ఇచ్చెను.ఆ తరువాత,నిందితుడు, దానిని తిరిగి చెల్లించుటలో విఫలమయ్యేను మరియు పలుమార్లు గట్టిగా కోరిన మీదట, చేబదులు పరిష్కారము నిమిత్తం, హైదరాబాద్ మలక్ పేట బ్రాంచి, సిండి కేట్ బ్యాంకు మీద, తీసుకొనునట్లుగాతేదీ. 23-02-2007 నాటి, నెంబరు.702489 గల చెక్కును అతను ఇచ్చెను.సమర్పించిన మీదట, "నిధులు లేమి" కారణంపై పేర్కొన్న చెక్కు తిరస్కరించబడింది.అందువల్లనే, ఈ ఫిర్యాదు.దర్యాప్తు ముగిసిన తరువాత, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంటు చట్టము, సెక్షన్ 138 క్రింద నేరముపై నిందితుని మీద చార్జి షీటు వేయబడినది.

నిందింతుని నేరము నిరూపించుటకు పి.డబ్ల్యు. 1 నుండి 3లు పరిక్షించబడినారు మరియు ఎక్స్. పి1 నుండి పి.5 లుగా గుర్తించబడినవి. ప్రతివాది తరపున డి.డబ్ల్యు.1 నుండి 3లు పరీక్షించబడినారు మరియు ఎక్స్. X1 నుండి X 4 లుగా గుర్తింపబడినవి.

మౌఖిక మరియు సాక్ష్య పత్రములను పరిశీలించిన మీదట నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్లు చట్టం సెక్షన్ 138 క్రింద నేరముపై, నిందితుని దోషిగా నిర్ధారించి పైన విధముగా శిక్షించెను.దీని వలననే వ్యధితుడై, నిందితుడు క్రిమినల్ అప్పీలు దాఖలు చేసెను, క్రింది అప్పీలు కోర్టు దానిని అనుకూలంగా పరిష్కరించెను. దీనిపై వ్యధితుడై, ఫిర్యాది ప్రస్తుత క్రిమినల్ అప్పీలు దాఖలు చేసెను.

వాదనలు విని, మరియు రికార్డులోని సాక్ష్యములు పరిశీలించబడినది.

ఎక్స్.పి1. చెక్కు తేది.23-02-2008 గలదనియు మరియు పి.డబ్ల్యు-1, 23-08-2008న అట్టి చెక్కును చట్ట బద్ధమైన ఆరు నెలల కాలము ముగిసిన తరువాత సమర్పించినని, విచారణ కోర్టు యొక్క తీర్పును వ్యతిరేకించుచూ నిందితుని నిర్దోషిగా క్రింది అప్పీలు కోర్టు అభిప్రాయపడెను. అందువలన, చెక్కు 23-02-2008 తేదీది కనుక అది 22-08-2008 నాటికి, అది, సొమ్ము పొందుటకు, బ్యాంకుకు చేరవల్సి యుండును, అప్పుడు మాత్రమే, సొమ్ము పొందుటకు ఆరునెలల కాలంలో బ్యాంకులో సమర్పించబడేనని పేర్కొనవచ్చును.అందువలన, చట్టబద్ధమైన ఆరు నెలల వ్యవధిలో సమర్పించుటలో ఫిర్యాది విఫలమైనాడు. అందుచేత, నిందితునిపై నోటీసు జారీ చేయుటకు, క్రిమినల్ కోర్టుకు అధికార పరిధి లేదు.
ఆ కారణముగా, విచారణ కోర్టు యొక్క దోషిగా నిర్ణయించుట మరియు నిందితునిపై శిక్ష విధించుటను, క్రింది అప్పీలు కోర్టు రద్దు చేసినది.

పైన చెప్పబడిన చర్చ దృష్ట్యా, మరియు క్రింది అప్పీలు కోర్టు తీర్పును పరిశీలించిన మీదట, క్రింది అప్పీలు కోర్టు సమగ్ర దృష్టితో సాక్ష్యమునకు విలువనిచ్చినదని మరియు నిందితుని నిర్ధోషిగా పేర్కొనుచూ ఇచ్చినది సహేతుకమైనదని మరియు చట్ట ప్రకారమేనని ఈ కోర్టు అభిప్రాయము.క్రింది అప్పీలు కోర్టు యొక్క తీర్పు వక్రమైన నివేదికల నుండి బాధించబడదు మరియు క్రింది అప్పీలు కోర్టులో నమోదు చేసిన నిర్దోషిత్వానికి ఈ కోర్టు జోక్యం అవసరం లేదు.అందువల్ల ఈ క్రిమినల్ అప్పీలును కొట్టివేయవల్సిఉన్నది.

ఆ ప్రకారంగా,క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది. ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లయితే అవి కొట్టివేయబడినది.

**న్యాయమూర్తి, రాజా ఎలాంగో**

తేదీ.26-08-2016.